నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం | 28 డిసెంబర్ 2024 | పేజీలు 8


## దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భారత దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని, దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని మృతి పట్ల ఆయన సంతాపం తెలియజేశారు. దేశ ప్రధాన మంత్రిగా 2004-2014 మధ్య అత్యుత్తమ సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశం ఆర్థికంగా స్థిరంగా ఉందంటే అందుకు ఆయన 1991లో చేపట్టిన సంస్కరణల ఫలితమేనన్నారు. పీవీ నరసింహారావు ప్రధానిగా, మన్మోహన్‌సింగ్ ఆర్థికమంత్రిగా ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. ఆర్థిక మంత్రిగానే కాకుండా ఆర్థిక సలహాదారుగా, ప్రధాన విత్త సలహాదారుడిగా, భారత రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు డైరెక్టర్‌గా దేశానికి విశేష సేవలందించి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. మృధు స్వభావిగా, గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకుడిగా ఆయన ఎదిగిన తీరు.. ఎందరికో స్ఫూర్తి పాఠమని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.




రైతే రాజు అన్నారు. రైతే వెన్నుముక అన్నారు. అలాంటి రైతుకు ఎరువులు ఇప్పించేవారు కరువయ్యారు. అటు అధికార పక్షం పట్టించుకోదు. ఇటు ప్రతిపక్షం పోరుబాట చేపట్టదు. అధికార పక్షానికైనా.. ప్రతిపక్షానికైనా ఓటు వేసేది రైతన్న.. అందరికి తిండి పెట్టేది రైతన్న.. అలాంటి రైతన్నకు ఎరువులు కష్టాలు.. ఎరువులతో నిండుకొని ఉన్నా, 'నో' స్టాక్.. అడిగితే ఛీదరింపులు.. ఛీత్కారాలు.. పరిస్థితి ఇలా ఉంది.

## ఎరువులా.. అదొక్కటి అడగద్దు !
# నో స్టాక్

**యూరియా, ఫాస్పేట్ 'నో' స్టాక్**

- నిండుకున్న రైతు సేవా కేంద్రాలు
- ఎరువులు కావాలంటే బయో గుళికలు కొంటేనే.. వ్యాపారుల నిబంధన
- మచ్చుకైనా కనిపించని స్టాక్ బోర్డులు
- నిద్రావస్థలో వ్యవసాయ శాఖ

2లో..

## మైనింగ్‌పై వాలిన
# పొలీ'ట్రిక్స్' గద్దలు




- అధికారం అండ
- మొదటి వికెట్ సీఐ బదలీ..
- తర్వాత రేసులో సైదాపురం ఎస్ఐ

పల్లెసీమల్లో గద్దలబారి నుంచి కోడి తన పిల్లలను కాపాడుకోనేందుకు తనరెక్కలకింద దాచిపెట్టేది. అయితే అది అప్పట్లో.. ఇప్పుడు ఈ గద్దలు అలివిగానివి. ప్రకృతి వనరులు దోచే గద్దలు. కంటికి కనపడిందా.. ఇక అంతే సంగతులు. దోచుకో.. దాచుకో.. ఈ పద్ధతి ఇప్పుడు. అది ఎర్రచందనమైన.. ఇసుకైనా.. మైనింగ్ రాయి అయినా.. కంటికి కనపడిందా దోచేయడమే. జిల్లాలో బడాబాబులకు బంగారంగా మారింది ప్రకృతి ఇచ్చిన ఖనిజ సంపద. అధికారం వీరికి చుట్టమైంది. పోలీస్ వ్యవస్థ రక్షణ కవచం అయింది. ఈ ఖనిజ సంపద దోచే గద్దల రెక్కలు కింద పోలీస్, పొలిటికల్ అందరూ సేదతీరుతున్నారు. ఎవరైనా.. 'ఉ' అనాల్సిందే.. 'ఉహు'.. అన్నారో ఇంటి బాట పట్టాల్సిందే ! అధికారం ఉందని వాటాకు అలవాటు పడి శృతి మించారో, కుర్చీ కదలాల్సిందే.. ఇంటిబాట పట్టాల్సిందే.. మైనింగ్ మాఫియా దెబ్బకు పడింది మొదటి వికెట్.. రెండవ వికెట్ ఎస్ఐగా భావిస్తున్నారు. **వివరాల్లోకి వెళ్ళితే..**

**సైదాపురం, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో విలువైన ఖనిజ సంపదను దోచుకుంటున్న కూటమి నేతలు కుయుక్తులు పనుతున్నారు. లీజులు ముగిసిన గనులపై ఆధిపత్యం కోసం ఎత్తుకు పైఎత్తు వేస్తున్నారు. అందినకాడికి అడ్డంగా దోచుకునేందుకు ప్రత్యర్థులు సైతం చుక్కలు చూపిస్తున్నారు. ఇక్కడ తామే డాన్‌లమని విర్రవీగుతున్నారు. తమ అక్రమాలకు అడ్డు తగిలితే అంతు చూస్తామని బెదిరిస్తూ.. నిత్యం ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురంలో మరో కేజీఎఫ్ దందా నడుస్తుందన్న మాటలు వినిపిస్తున్నాయి. కాలం చెల్లిన గనులపై కూటమి నేతల పని జోరుగా సాగుతుంది. కాలం చెల్లిన గనులను దక్కించుకునేందుకు కూటమిలో కుమ్ములాటలు, ఒకరిపై ఒకరికి ఫిర్యాదులు చేసుకుంటున్నారు. కొత్తగా పార్టీలో చేరిన నేత -మిగతా 2లో

### పారదర్శకంగా, నిష్పక్షపాతంగా..
### పోలీసు కానిస్టేబుల్
## దేహదారుఢ్య పరీక్షలు


**జిల్లా ఎస్పీ కృష్ణకాంత్**




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

పారదర్శకంగా, నిష్పక్షపాతకంగా పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు ఆదేశాలు, నియమ నిబంధనల మేరకు, బోర్డు వారు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు ఫిజికల్ మేజర్మెంట్ పరీక్ష, ఫిజికల్ ఎఫిషయన్స్ పరీక్షలను పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో -మిగతా 2లో

### వైఎస్ఆర్ సీపీ
## పోరుబాట విజయవంతం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని మినీ బైపాస్‌లోని పరమేశ్వరి కళ్యాణ మండపం నుండి బాలాజీ నగర్ క్రాస్ రోడ్ మీదుగా మిలీనియం విద్యుత్ సబ్ స్టేషన్ వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, ప్రజలపై మోపిన అదనపు విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ఆర్సిపి శ్రేణులు -మిగతా 2లో

### రాపూరు సీఐగా
## ఎన్.సత్యనారాయణ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్.సత్యనారాయణ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కృష్ణ వీఆర్‌కు బదిలీ అవడంతో బాపట్ల స్పెషల్ బ్రాంచ్ సీఐగా పని చేస్తున్న సత్య నారాయణను రాపూరు సీఐగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన సీఐగా బాధ్య తలు చేపట్టారు. నూతన సీఐకి రాపూరు ఎస్సై వెంక టరాజేష్, పోలీసు సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

# పారదర్శకంగా, నిష్పక్షపాతంగా.. కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు

*(మొదటి పేజీ తరువాయి)*

30 నుండి జనవరి 9 వరకు జరుగుచున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 4690 మంది అభ్యర్థులలో 3,855 మంది పురుషులు, 835 మంది స్త్రీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. పకడ్బందీగా శారీరిక దారుఢ్య పరీక్షలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు సంసిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీసు రిక్రూట్మెంట్‌కి సంబంధించి విధి నిర్వహణలో పాల్గొననున్న పోలీసు అధికారులు, సిబ్బందితో విధి విధానాలు, పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, బందోబస్తు తదితర అంశాలపై సమీక్షించారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, జిల్లాలో ప్రణాళికాబద్ధంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఏర్పాట్లు చేసామన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలు.. బయోమెట్రిక్ అథెంటికేషన్, ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు (1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ ), వెరిఫికేషన్ - 2 (స్పెషల్ బెన్ఫిట్స్, లోకల్ స్టేటస్), రిజల్ట్ కౌంటర్ వరకు అంచెలంచెలుగా సమగ్రంగా విధులు నిర్వర్తించేలా క్లుప్తంగా వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు, దేహదారుద్య పరీక్షల నిర్వహించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు,



వైద్యపరమైన అంశాలలో పటిష్టమైనటు వంటి చర్యలు తీసుకున్నట్లు, అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దేహదారుఢ్య పరీక్షలు వచ్చే అభ్యర్థులు ఒరిజినల్, అటెస్టడ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికట్లు ఇవ్వని పక్షంలో అభ్యర్థిత్వం తిరస్కరబడతాయన్నారు. అభ్యర్థుల ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కుల జాబితా, డిగ్రీ మార్కుల జాబితా, ప్రొవిజినల్ లేదా ఒరిజి నల్ డిగ్రీ సెర్టిఫికేట్, ఇటీవల తీసుకున్న కుల ధృవీకరణ పత్రం, కమ్యునిటీ సర్టిఫికేట్ (6 నెలలలోపు తీసుకుని ఉండాలి), బీసీ అభ్యర్థులు క్రిమిలేయర్ సెర్టిఫికేట్.. నోటిఫికేషన్ విడుదల తేదీ తరువాత తీసుకోవాలి. ఆ సర్టిఫికేట్ తప్పకుండ తీసుకుని రావాలి. స్టడీ సర్టిఫికేట్స్ 4 వ తగతి నుండి 10వ తరగతి వరకు.. ఒరిజినల్ ఎన్‌సీసీ, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సెర్టిఫికేట్‌లు ఏ, బీ, సీ సెర్టిఫికేటేలు. సర్విస్ సర్టిఫికేట్‌లు, ఒరిజినల్ ట్రైబ్ సర్టిఫికేట్‌లు/ ఏజెన్సీ ఏరియా సర్టిఫికేట్, పోలీసు ఎగ్జిక్టివి, చిల్డ్రన్ ఆఫ్ పోలీసు పర్సనల్. ఎక్స్ సర్విస్ మెన్ సర్టిఫికేట్ (సర్విస్ బుక్‌తో పాటు), మెరిటోరియస్ స్పోర్ట్స్ సర్టిఫికేట్. కాల్ లెటర్‌లో తెలిపిన స్కోరు కార్డ్ (ఒరిజినల్ రిజల్ట్). స్టేజ్-1 అప్లికేషన్, స్టేజ్-2 అప్లికేషన్‌లను తప్పనిసరిగా తీసుకొని రావాలని ఎస్పీ తెలిపారు. కాల్ లెటర్‌లో తెలిపిన తేదీ, సమయానికి అభ్యర్థులు హాజరు కావాలి. నిర్ణీత సమయానికి అభ్యర్థి హాజరు కానిపక్షంలో అభ్యర్థులను అనుమతించరు. స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులను అనుమతించరు. అభ్యర్థి ఒక్కరికి మాత్రమే మైదానంలోకి అనుమతి ఇస్తామన్నారు. పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించినది మొదలుకుని, వారు దేహదారుఢ్య పరీక్షలు ముగించుకుని మైదానం నుండి తిరిగి వెళ్ళే వరకూ వారికి అర్థమయ్యే రీతిలో ప్రతి పరీక్ష ఘట్టాన్ని సూచించే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను సూచించారు. అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దని, ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు ఇవ్వమని ప్రచారం చేసే వారి యొక్క సమాచారాన్ని డయల్ 112, స్థానిక పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఎరువులా.. అదొక్కటి అడగొద్దు !

# 'నో' స్టాక్



**రాపూరు, మేజర్‌న్యూస్ :** అసలే అరకొర పంటలు సాగు చేస్తున్న రైతాంగానికి గోరుచుట్టుపై రోకటి పోటులా తయారైంది రాపూరు రైతుల పరిస్థితి. గ్రామాల్లో రైతులు వర్షాల్లేక, చెరువుల్లో నీళ్ళు లేక చాలా గ్రామాల్లో పంటలు వేయడం మానేసి ప్రత్యామ్నాయ పనులు చూసుకుంటున్నారు. మరి కొందరు రైతులు తమకు జీవనాధారమైన వ్యవసాయాన్ని నమ్ముకొని పంటలు సాగు చేస్తున్నారు. కొందరు బోర్ల కింద.. మరి కొందరు చెరువుల కింద కొద్దిమొత్తంలోనే వరి సాగు చేస్తున్నారు. వారికి సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాల్సిన వ్యవసాయ అధికారులు ప్రకటనల ఆర్భాటమే తప్ప, ఆచరణలో ఆమడదూరంలో ఉండటంతో రైతులు ఎరువుల కోసం పొరుగు మండలాలకు పరుగులు తీయాల్సిన దుస్థితి దాపురించిందని వాపోతున్నారు. అటు గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో స్టాకు లేదు అంటున్నారు వ్యవసాయ క్షేత్ర సహాయకులు.. ఇటు వ్యాపారుల వద్ద నిల్వలు లేవని సమాధానం చెబుతున్నారు వ్యాపారులు. ఇక్కడే వ్యాపారులు హస్తలాఘవం ప్రదర్శిస్తున్నారు. ఫాస్ఫేట్ గానీ, యూరియా గానీ స్టాక్ లేదనే సమాధానం చెబుతున్నారు. మరి కొందరికి ఎరువులు రావడం లేదని, యూరియా బస్తా ఎంఆర్‌పీ కంటే అధిక ధర 350కి, రైతులు అధికంగా వినియోగించే 20:20:13 ఫాస్ఫేట్ ఎంఆర్‌పి 1300 కాగా 1350కి.. అది కూడా బయో గుళికలు కొనాలనే నిబంధన విధిస్తున్నారు. లేదంటే ఎరువులు స్టాక్ లేదంటున్నారు. చేసేది లేక స్తోమత ఉన్నవాళ్ళు కొంటున్నారు. లేనివారు పక్క మండలాలైన డక్కిలి, పొదలకూరు, గూడూరుకి పరుగులు తీస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు ఇస్తుందే తప్ప, పట్టించుకోవడం లేదనే విమర్శలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. వ్యాపారులు షాపుల బయట స్టాక్ బోర్డులు ఏర్పాటు చేసి స్టాక్ వివరాలు ఏరోజుకా రోజు ప్రదర్శించాలనే నిబంధన ఉన్నా.. మచ్చుకు కూడా కనిపించకపోవడం గమనార్హం. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకి ఎరువులు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ కంటే అధికంగా అమ్మకాలు జరగకుండా నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

# వైఎస్ఆర్ సీపీ పోరుబాట విజయవంతం

*(మొదటి పేజీ తరువాయి)*

డిమాండ్ చేశాయి. నిరసన ర్యాలీలో ముఖ్యఅతిథిగా నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలపై అదనపు విద్యుత్తు చార్జీల భారాన్ని మోపడం దారుణమన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు విద్యుత్తు చార్జీలు పెంచమని, ప్రజలపై భారం పడకుండా విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని మోసపూరితమైన హామీలు ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు ప్రజలపై అదనపు విద్యుత్ ఛార్జీల భారం మోపడం సరికాదన్నారు. నెల్లూరు నగర వైసీపీ సమన్వయకర్త, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతమైంది. నిరసన ర్యాలీ అనంతరం పార్లమెంటు పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర వైసిపి సమన్వయకర్త పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళ నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు మిలేనియం విద్యుత్ సబ్ స్టేషన్ అధికారికి వినతిపత్రాన్ని అందించారు.

వైఎస్ఆర్సీపీ శ్రేణులు అందరూ ఏకతాటిపై కలసి వచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ర్యాలీని విజయవంతం చేశారు. నిరసన ర్యాలీ సందర్భంగా మినీ బైపాస్ రోడ్ అంతా జనసందోహంగా మారింది.

# మైనింగ్‌పై వాలిన పోలీ'ట్రిక్స్' గద్దలు

*(మొదటి పేజీ తరువాయి)*

కనుసన్నల్లో మైనింగ్ ఆపరేషన్ జరుగుతుంది. వెంకటగిరి నియోజకవర్గంలో మైనింగ్ మాఫియా మరో కేజీఎఫ్‌ను తలపిస్తుంది. గతంలో ఆక్రమించుకొని అక్రమంగా వ్యాపారులు చేసిన వారిపై రంగ ప్రవేశం చేసి తామే డాన్‌లమంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ గనులు మావి, మీరు వస్తే బాగుండదు.. అని ఆ గనుల ఆ ప్రాంతంలోని వాసులు అంటున్నా పట్టీ పట్టనట్లు దందా సాగిస్తున్నారని ఆరోపణ.

సైదాపురం మండలంలోని ఓరుపల్లి గ్రామ సమీపంలో ఉన్న మైకా మైండ్ ఉండేది. గతంలో చెన్నైకి చెందిన ఓ పెద్ద ప్రైవేట్ కంపెనీ ఆధీనంలో ఉండేది. అయితే 1974 నుంచి 2021 వరకు శ్రీ షిరిడి సాయి మైండ్స్ కంపెనీ వారికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. 2021 మార్చి 18 ఆ కంపెనీకి లీజు గడువు ముగిసింది. సర్వే నంబర్ 1లో 12.65 సెంట్లు గ్రామ నిమిత్తం పోరంబోకు భూమి 2-1లో 14-29 ఎకరాల్లో అనాదినం భూమి ఉంది. అయితే ఆ కంపెనీకి చెందిన వారు మళ్లీ లీజు దరఖాస్తు చేసుకున్నారు. కానీ లీజు మాత్రం నేటికీ ఇవ్వలేదు. ఆగని సదరు యజమాని నుంచి ముగ్గురు వ్యక్తులకు కూడా మార్పిడి జరిగింది. కానీ లీజు మాత్రం ఇవ్వలేదు. ప్రస్తుతం తానే ఆ గనిని కొనుగోలు చేసి గత ఏడాది నుంచి పనులు సాగిస్తున్నారు. ఇటీవల ఆ గనిలో కూటమి నేతలు ప్రత్యేక పూజలు చేసి పలు పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రస్తుతం ఆ గని దక్కించుకున్న వారంతా కోటీశ్వరులుగానే చలామణి అవుతున్నారు. ఆ గనిలో ఉన్న తెల్లరాయికి మంచి గిరాకీ ఉండడమే కారణం.



నెల్లూరుకు చెందిన ఓ నేత కనుసన్నల్లో పనులు జరిగేవని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కూడా తన అనుచరులతో ఆ గనిలో నిత్యం పనులు చేస్తున్నట్లు సమాచారం. కానీ స్థానిక కోటమి ముఖ్యనేత 50 శాతం వాటా కావాలంటూ పట్టుపడడంతో వారి మధ్య ఏమి జరిగిందో తెలియదు గానీ, స్థానిక నేత పర్యవేక్షణలో జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సైదాపురం మండలంలో దొరికే మైకా క్వార్జిట్టు ఖనిజ సంపదను టన్ను 20 వేల నుంచి రెండు లక్షల దాకా పలుకుతుందని, దీంతో అక్రమార్కులు కాలం చెల్లిన గనులలో ఉన్న ఖనిజ సంపదను అడ్డదిడ్డంగా దోచేస్తున్నారు. కొందరు కూటమి నేతలు ఆ గనుల్లోని ఖనిజ సంపదను సొంతం చేసుకునేందుకు రాజకీయ పైరవీలు సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా.. సంబంధిత అధికారులు తమకేమీ తెలియదన్నట్టు చేతులు ముడుచుకొని కూర్చోవడం గమనార్హం.

చైనా దేశం నుంచి భారతదేశం వచ్చి భారతదేశంలోని ఆంధ్రాలో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని సైదాపురం మండలంలో పలు రకాలైన స్టోన్స్ పల్స్‌పారు మైకా కోర్జి క్వారీ గ్లాసిక్ మొదలైన విలువైన ఖనిజా సంపదను కొనేందుకు రావడంతో ఈ యొక్క ఖనిజ సంపదను అక్రమంగా మాఫియా తరలిస్తోంది. వీటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పుష్పాలు చెలరేగిపోతున్నారు. మాఫియా డాన్లు పగలు లోడు ఎత్తుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని రాత్రయ్యేసరికి లోడింగ్‌లు ఎత్తి సరఫరా చేయడం జరుగుతుందని, పలుమార్లు అధికారులకు తెలిపినప్పటికీ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మండలంలో పలు మైనింగ్‌లపై రాయి పౌడర్ ఫ్యాక్టరీలపై సంబంధిత తహసిల్దారును వివరణ కోరగా.. అపర్ణ మినరల్స్‌కి తప్ప మరేదానికి పర్మిషన్ లేదని తేల్చి చెప్పారు. అయితే మండలంలోని పలు డ్రై పౌడర్ ఫ్యాక్టరీలో డైలీ వర్క్ జరుగుతూ లారీలతో లోడ్లు తరలిస్తుండటం జరుగుతూ ఉంది.

ఈ ప్రాంతంలో లారీలు, ట్రిప్పర్లు రాకపోకలు వల్ల రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని, వీటి గురించి పట్టించుకొని ప్రజలకు చేయూతనివ్వాలని పలువురు కోరుతున్నారు.

# వైసీపీ విద్యుత్ పోరుబాట విజయవంతం

**మోసపు హామీ లతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు**



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరిలో వైసీపీ శుక్రవారం తలపెట్టిన విద్యుత్ పోరుబాట విజయవంతం అయింది నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తొలుత ట్యాంక్ బండ్ వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్దా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైసీపీ నియోజకవర్గ నాయకులతో కలిసి ర్యాలీగా విద్యుత్ సముదాయానికి చేరుకొని డిఈకి వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక పంచాయతీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, ప్రజలపై మోపిన అదనపు విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలపై అదనపు విద్యుత్తు చార్జీల భారాన్ని మోపడం దారుణమన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్తు చార్జీలు పెంచము, ప్రజలపై భారం పడకుండా విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని మోసపూరితమైన హామీలు ఇచ్చినా చంద్రబాబు నాయుడు ఇప్పుడు ప్రజలపై అదరపు విద్యుత్ ఛార్జీలు మోపడం దారుణం అన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఆరునెలలు గడుస్తున్న ఒక్క హామీ నెరవేర్చలేదు అన్నారు. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అన్నారు. జగన్ పిలుపుతో ఏకతాటిపై వైఎస్ఆర్సీపీ శ్రేణులు అందరూ ఏకతాటిపై కలిసి వచ్చి కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ర్యాలీని విజయవంతం చేశారు. ప్రజల పక్షాన పోరాటం పేరుతో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీని విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి దుత్తలూరు సీతారామపురం వింజమూరు జడ్పీటీసీలు మోడీ రామాంజనేయులు, లెక్కల లక్ష్మి కాంతమ్మ, రమణారెడ్డి, బాలకృష్ణ రెడ్డి, కన్వీనర్‌లు గానుగపెంట ఓబుల్ రెడ్డి, చింతం సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, మండల తిరుపతి నాయుడు, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, మాల్యాద్రి రెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డి, అలీ అహమద్, ఖిల్జి సలీం, రమణారెడ్డి, రాజా, జనార్దన్ రెడ్డి, సలీం, హరి, టింకర్ బాబు, తిరుపతి రెడ్డి, అక్కుల్ రెడ్డి, లెక్కల మాలకొండారెడ్డి, మీసాల సుబ్బారాయుడు, దేగ వంశీ, నరసింహారెడ్డి, మూర్తుజా, ఎసదని, జి.శ్రీనివాసులురెడ్డి, కె.వెంకటరెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, యు.గురవయ్య, పెంచలయ్య, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కోవూరుపల్లి పంచాయితీలో రెవెన్యూ సదస్సు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం రెవెన్యూ సదస్సు బోగోలు మండలం కోవూరుపల్లి సచివాలయంలో శుక్రవారం మండల రెవెన్యూ అధికారి అయిన ఎం.సురేష్ బాబు అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి సత్వరమే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుపురు రామ మోహన్ రెడ్డి, నాటకరాని శీనయ్య, నాటకరాని రంగయ్య, నాటకరాని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ

## మెప్మా ఆధ్వర్యంలో జీవనోపాదులు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నైపుణ్య అభివృద్ధి శిక్షణ అనగా ఎన్ఎస్‌డీసీ, ఎన్‌డీసీ, ఎన్ఏపీ ద్వారా శిక్షణ పొంది సర్టిఫికెట్లు జారీ చేసిన ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ఏసి, గీజర్, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ రిపేర్ చేసేవారు. బ్యూటిషియన్ (స్త్రీలు, పురుషులు) మొదలగు వారికి హోమ్ ట్రైయలింగ్ ఫ్లాట్ ఫామ్ ద్వారా ఆన్ బోర్డ్ చేయించి జీవనోపాధి కల్పించడం జరుగుతుంది. అందువలన పైన పేర్కొనబడిన సేవలు అందించే అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు నగరపాలక సంస్థలోని మెప్మా విభాగంలో తేదీ28-12-2024 నుండి 04-01-2024 వరకు ఆన్‌లైన్ అభ్యర్థులు వివరాలు నమోదు చేసుకోవాలని, అదేవిధంగా ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, రెండు ఫోటోలు తీసుకొని రావాలని, ఇతర సమాచారానికి కే.కవిత సీఎంఎం,7901311583, షేక్ జరీనా సీఎంఎం, 7901311569లను సంప్రదించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మాజీ మంత్రితో కొనసాగుతున్న సుదీర్ఘ చర్చలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కాకాణి గోవర్ధన్ రెడ్డితో నెల్లూరు డైకస్ రోడ్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చలకు విజయ డైయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డితోపాటు పలువురు నేతల హాజరు.

# ఎలుగుబంటి దాడి.. వ్యక్తికి తీవ్ర గాయాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని జీ.అయ్యవారిపల్లి గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తిపై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన శుక్రవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన సింగనబోయిన పోతయ్య తన జీవాలను సమీప ఆటవీ ప్రాంతానికి మేతకు తోలుకెళ్లారు. ఈ క్రమంలో చెట్ల పొదల్లో ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా అతనిపై దాడి చేయడంతో చేతులు, కాళ్లపై తీవ్ర గాయాలయ్యాయి. దాని బారినుంచి ఏలాగోలా తప్పించుకొని రోడ్డుపైకి పరుగులు తీసిన పోతయ్య గ్రామస్తులకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని పోతయ్యను ఆటోలో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామ సమీపంలో ఎలుగుబంటి సంచరిస్తుందని, గత పది రోజుల క్రితం గ్రామానికి చెందిన చేతల రామయ్య పై సైతం దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకొని వచ్చాడని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న వైద్యశాలకు చేరుకొని క్షతగాత్రున్ని పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఉన్నతాధికారులతో చర్చించి ఎలుగుబంటిని నియంత్రించడంతోపాటు పరిహారం వచ్చేలా చర్యలు చేపడతామని బాధితునికి భరోసా ఇచ్చారు.

# 'కొత్త ఏడాది'లో సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

- శుభాకాంక్షల పేరుతో సెల్‌ఫోన్లలోకి జొరబడే ప్రయత్నం
- ఆకర్షణీయ సందేశాలు తయారు చేసుకోవచ్చని ఊరిస్తూ లింకులు
- క్లిక్ చేస్తే ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ సమాచారం పరాధీనం
- ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నౌరాజ్




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి పండగను, సందర్భాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్న సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం 'నూతన సంవత్సర శుభాకాంక్షలు' పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సిద్ధమవుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నౌరాజ్ అన్నారు. శుక్రవారం పొదలకూరు మండలంలోని గురవాయపాలెం గ్రామంలో పొదలకూరు ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నౌరాజ్, కార్యదర్శి ఎస్‌కే అహ్మద్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రకరకాల చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహ తయారు చేసుకొని పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని సెల్‌ఫోన్లకు సందేశాలు వస్తున్నాయని, పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు బ్యాంక్ సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలు రకాల బ్యాంకు పథకాలు, సేవలపై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన పోస్టర్లు చూపరులను ఆకొట్టుకున్నాయి. సంస్థ రిసోర్స్ పర్సన్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పొదుపు అవసరం, సైబర్ నేరాలపై బ్యాంక్ ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ, డెబిట్ కార్డుల పిన్, సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో మహిళలు, బ్యాంకు ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# సంపదసృష్టి అంటే ప్రజలపై భారం మోపడమేనా



- ఎన్నికల్లో హామీలు గాలికేనా
- నిరసన సందర్భంగా వైసిపి మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సంపదసృష్టి అంటే ప్రజలపై భారం మోపడమేనా, ఎన్నికల హామీలు గాలికేనా అని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు ఆత్మకూరులో శుక్రవారం విద్యుత్‌చార్జీలపై వైసీపీ ప్రజాపోరుబాట కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించారు. స్తానిక మున్సిపల్ బస్టాండువద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి విక్రమ్‌రెడ్డి పూలమాల వూసిన అనంతరం అక్కడనుండి తమ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో జెండాలు, ప్లకార్డులు చేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ జెఆర్‌పేట, బిఎస్ఆర్‌సెంటర్‌ల మీదుగా ర్యాలీగా ఎల్ఆర్‌పల్లిలోని విద్యుత్‌శాఖ ఈఈ కార్యాలయం వరకు వెళ్లారు. అక్కడ ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, నాయకులు అందజేశారు. ఈసందర్భంగా మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేస్తూ ప్రసంగించారు. ఎన్నికలసమయంలో గత ప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంచిందని, తాను అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోనని, తగ్గిస్తానని బహిరంగసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. తీరా చూస్తే ఆరునెలలు తిరగకముందే విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలపై బాదుడే కార్యక్రమంగా 15వేల కోట్ల రూపాయల పెనుభారం మోపారని, ఈలెక్కన రానున్న రోజుల్లో లక్షకోట్ల విద్యుత్‌చార్జీలపెంపు భారాన్ని ప్రజలపై మోపేలా ఉన్నారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇసుక ఉచితమని చెప్పి నేడు ధర రెట్టింపు చేశారని, సూపర్ సిక్స్ పథకాలు అంటూ హామీలిచ్చి, అధికారం పొందిన తెలుగుదేశం ప్రభుత్వం ఆ హామీపథకాలు అమలు చేయకపోగా గతంలో తాము అమలుచేసిన అమ్మఒడి, విద్యాదీవెన, ఆసరా తదితర అనేక సంక్షేమ పథకాలను నిలిపివేసి ప్రజలకు అన్యాయం చేశారని ఆన విమర్శించారు. సూపర్‌సిక్స్ తదితర పథకాలు అమలుచేస్తామని ఎన్నికలసమయంలో చంద్రబాబు చెప్పారని, అందుకు లక్షా 30వేల కోట్లరూపాయలు అవసరం అని, ఎలా సమకూరుస్తారని మీడియా ప్రశ్నించగా సంపదసృష్టిస్తాన న్నారని, తీరా చూస్తే ప్రజలపై భారం మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈవిదంగా బాదుడు తదితర నిధులన్ని తీసుకెళ్ళి అమరావతికి వెచ్చిస్తున్నారని, అమరావతి నిర్మాణాన్ని రియల్‌ఎస్టేట్ వ్యాపారానికే శరవేగంగా నిర్మిస్తున్నారని ఆయన విమర్శిస్తూ ఈ నిధులు ప్రజలకు వెచ్చిస్తే అనేక సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. గతంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో వివిద అభివృద్ధి కార్యక్రమాలకు 250కోట్ల రూపాయలు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. తాము ప్రజాతీర్పును గౌరవిస్తూ ఏడాదిపాటు మౌనంగా ఈప్రభుత్వ పాలనచూద్దామనుకున్నామని, తీరా చూస్తే ప్రజలపై బాదుడు, వివిద అరాచకాలు చూసి ప్రజలపక్షాన ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సి వచ్చిందని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఎన్నికల హామీలు అమలుచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జేసిఎస్ కన్వీనర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల మండలాధ్యక్షులు బోయళ్ళ పద్మజారెడ్డి, పెయ్యల సంపూర్ణమ్మ, తూమాటి విజయభాస్కరరెడ్డి, ఏఎస్ పేట, చేజర్ల జెడ్పిటిసి సభ్యులు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, పీర్లపార్థసారధి, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, సొసైటీల మాజీ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వాసిలి సర్పంచ్ చెలికా రమాహరిబాబు, ఆరవేడు సర్పంచ్ సూరం ప్రసాద్‌రెడ్డి, ఆత్మకూరు వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, తోడేటి మణి, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, గడ్డం శ్రీనివాసులురెడ్డి, చేజర్ల వైసిపి నాయకులు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మర్రిపాడు వైసిపి నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు, సుబ్బిరెడ్డి, ఏఎస్‌పేట వైసిపి నాయకులు అంబవరపు కోటిరెడ్డి, పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి, పులిమి రమేష్‌రెడ్డి, అనంతసాగరం వైసిపి నాయకులు అక్కలరెడ్డి అంకిరెడ్డి, సుబ్బారెడ్డి, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, మర్రిపాడు, సంగం, చేజర్ల మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటులో ముందడుగు

- నెల్లూరులో స్థల పరిశీలన చేసిన ఈఎస్ఐ బృందం
- ఇటీవల ఢిల్లీలో కేంద్రమంత్రి మన్‌సుఖ్‌మాండవీయను కలిసిన ఎంపీ వేమిరెడ్డి
- నెల్లూరులోనే ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ఈ మేరకు నెల్లూరుకు వచ్చిన బృందం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈఎస్ఐసీ ప్రాజెక్టును నెల్లూరుకు తీసుకువచ్చేందుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేసిన కృషి ఫలితం దిశగా సాగుతోంది. శుక్రవారం విజయవాడ నుంచి ఈఎస్ఐసీ రీజినల్ డైరెక్టర్ ఎ.వేణుగోపాల్, డాక్టర్ ప్రదీప్, దత్తాత్రేయ, రవికుమార్, కర్తార్ సింగ్ లక్కీ, లీలా కుమారిలతో కూడిన ఈఎస్ఐ బృందం శుక్రవారం నెల్లూరు నగరానికి వచ్చి ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో ఉన్న 2.18 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్‌మాండవీయని, ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్‌కుమార్ సింగ్‌ను కలిసి నెల్లూరు హెడ్ క్వార్టర్‌లో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడు పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. నెల్లూరుకు కేటాయించిన హాస్పిటల్‌ను విజయవాడలోని ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అథారిటీ వారు.. స్థలాభావం అన్న కారణంతో మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారని నాడు వారికి విన్నవించారు. దానిపై పరిశీలించి నెల్లూరులోని ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో అందుబాటులో ఉన్న 2.18 ఎకరాల్లో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. దాంతో ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి మేరకు అన్ని అంశాలను పరిశీలించేందుకు ఈఎస్ఐసి బృందం శుక్రవారం పరిశీలన చేశారు. సదరు నివేదికను రెండు మూడు రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. దాంతో జిల్లాలో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. హాస్పిటల్ ఏర్పడితే అసంఘటిత కార్మికులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చినట్లవుతుంది.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఇటీవల వివాహం జరిగిన వధూవరులను శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీర్వదించారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య సోదరుడు చిల్లూరు వెంకటేశ్వర్లు కుమారుడు చిల్లూరు వెంకటరాకేష్-సంతోషలక్ష్మిల వివాహం ఈనెల 25వ తేదీన జరిగింది. శుక్రవారం విక్రమ్‌రెడ్డి వారి ఇంటికెళ్ళి వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, వైసిపి నాయకులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్‌బాషా, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో వైఎస్సార్ పోరుబాట



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కరెంటు చార్జీలు పెంచము అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం కరెంటు చార్జీల బాదులే బాదులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం వరకు నిరసన తెలియజేస్తూ, ర్యాలీగా వెళ్లి డివిజనల్ ఇంజనీర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ కూటమి సంక్షేమ పథకాలను అమలు చేయకుండా మాట తప్పారని, ఇకనైనా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులో సమస్యలు పరిస్కారం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని తిరుమలపురం గ్రామంలో శుక్రవారం తహసీల్దారు సుభద్ర ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజలు, రైతులు వినతులు సమర్పించారు. ప్రజలు అందజేసిన ఆర్జీలకు త్వరితగతిన పరిష్కారమార్గం చూపుతామని ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్ఐ సురేంద్ర, విఆర్వో రాజేష్, సర్వేయర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ‘స్మార్ట్ స్ట్రీట్ బజార్’ ప్రాజెక్టును వేగవంతం చేయండి

## కమిషనర్ సూర్యతేజ




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మున్సిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న ‘స్మార్ట్ స్ట్రీట్ బజార్’ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్ నందు ప్రాజెక్టుపై సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విద్యుత్ సంబంధిత పనులు అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు విభాగం ఆధ్వర్యంలో నిర్మాణ సామాగ్రి పర్యవేక్షణ, దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, కంటైనర్లు దెబ్బ తినకుండా నిఘా ఉంచాలని తెలియజేశారు. వీధి వ్యాపారుల నుంచి ‘స్మార్ట్ స్ట్రీట్ బజార్’ ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్, విద్యుత్ శాఖ సిబ్బంది సంయుక్త తనిఖీల ద్వారా టైం లైన్ ప్రిపేర్ చేయాలని, నగరంలో ప్రతి ఒక్క విద్యుత్ స్తంభానికి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. జంక్షన్ల వద్ద అవసరమైన చోట విద్యుత్ కాంతి పెంచడానికి లైట్ల మార్పు చేయాలని అదేవిధంగా లైటింగ్ పనుల నిర్వహణపై ప్రతిరోజు క్రమం తప్పకుండా తనిఖీలు చేపడతానని అధికారులకు కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ రహంతు జానీ, డీఈ రఘురాం, విద్యుత్ శాఖ ఈఈ, డీఈలు, పోలీసు విభాగం, మెప్మా విభాగం, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారమే.. రెవెన్యూ సదస్సుల ధ్యేయం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని కోదండరామపురం గ్రామానికి సంబంధించిన భూ సమస్యల తీర్చుటకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ ప్రమీల తెలిపారు. రైతుల తమ సమస్యలను రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకుని వచ్చిన వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. శుక్రవారం కోదండరాంపురంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వినతలు వచ్చాయని, రికార్డులు పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామన్నారు. రెవిన్యూ సిబ్బందికి రైతుల కూడా సహకరించాలని ఆమె కోరారు. భూ సమస్యలు ఉన్నప్పుడు రైతుల కూడా సహకరిస్తేనే త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. పతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతుల సమస్యలను చెందిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ ఈఈ మాధవరావు, ఎండోమెంట్ అధికారి శాంతయ్య, ఆర్ఐ శ్రీజ, మండల సర్వేర్ శోభన్ బాబు, శ్యాంసన్, వీఆర్వో రహంతుల్లా, సచివాలయం సర్వేయర్ శ్రీహరి, నాయకులు నారాయణరెడ్డి, మద్దూరి శ్రీనివాసులు, జనసేన నాయకులుపల్లె కొండా మాధవ్ రావు, తెలుపోలు రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ పోరుబాటలో కాకాణి






**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ‘వైయస్సార్సీపీ పోరుబాట’ భారీ ర్యాలీలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణమ్మతో కలిసి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, విద్యుత్ శాఖ వారికి మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. తొలుత మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన అనంతరం, భారీగా తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ‘వైయస్సార్సీపీ పోరుబాట’ ర్యాలీలో పాల్గొన్నారు. ‘వైయస్సార్సీపీ పోరుబాట’ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలనుద్దేశించి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు, ఎన్నికలకు ముందు ప్రజలు అవకాశం ఇస్తే, అధికారంలోకి వచ్చాక 5 సంవత్సరాల పాటు, కరెంటు చార్జీలు పెంచనంటూ ఇచ్చిన హామీ తాలూకా ఆడియోను కాకాణి వినిపించడంతో షేమ్.. షేమ్.. అంటూ ప్రజల నుండి పెద్ద ఎత్తున వినిపించిన నిరసనలు తెలిపారు. ఆనం విజయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ‘వైయస్సార్సీపీ పోరుబాట’ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి, విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## పెన్నా డెల్టాచైర్మన్‌ని కలిసిన పోట్ల ప్రసాద్



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం లేగుంట పాడు గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డికి ఇటీవల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, జిల్లా నాయకుల సహకారంతో పెన్నా డెల్టా ఛైర్మన్‌గా పదవి లభించడం జరిగింది. దానిలో భాగంగా శుక్రవారం పాటూరు వార్డు మెంబర్ పోట్ల ప్రసాద్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మాజీ ప్రధాని, పద్మ విభూషణ్ మన్మోహన్ సింగ్ మృతికి కాంగ్రెస్ పార్టీ నగరంలోని ఇందిరా భవన్‌లో శుక్రవారం ఘనంగా నివాళులర్పించింది. డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవ కుమార్‌రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నిజాయితీపరుడు నిరాడంబరుడు ఆర్థికవేత్త సంక్షోభ సమయంలో భారతదేశాన్ని అభివృద్ధి పదంలో తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని ఉపాధ్యక్షుడు బాల సుధాకర్ గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు ఆయన ఆశయాలను కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు మోహన్ రెడ్డి, అల్లావుద్దీన్, మల్లికార్జున్ రెడ్డి, లీగల్ సెల్ సుధీర్, యూత్ కాంగ్రెస్ గణేష్, సుజాత సేవాదళ్, ఇర్ఫాన్, కిషోర్, రెహమాన్ హాజీ అనీఫ్ ఆదినారాయణ సమీర్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్ల కుమార్తె హరిప్రియ నిశ్చితార్థ వేడుకలు వైకుంఠపురంలో గురువారం తన నివాసం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. హరిప్రియ సాయికుమార్‌లను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు.

## డి.మురళీమోహన్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి.మురళీ మోహన్ జన్మదిన వేడుకలను రెడ్‌క్రాస్ హాస్పిటల్ నందు మేనేజర్ భక్తవత్సలరెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మి, అగ్నిమాపక అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భారీ కేక్ కట్ చేసి ఫైర్ అధికారులు, సిబ్బందికి పంచి పెట్టారు. తదుపరి నెల్లూరు అగ్నిమాపక సిబ్బంది క్యాన్సర్ హాస్పెటల్ నందు రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు. స్థానిక అగ్నిమాపక సిబ్బంది మురళీమోహన్ పై అభిమానంతో 50 మంది రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆయన మీద అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లులు కట్టకుండానే వైసీపీ నేతలు భారీగా మెక్కేశారు

- కాంట్రాక్టర్ అవతారమెత్తి మరీ దోచేసిన అనికేపల్లి వైసీపీ నేత
- ఇల్లులు కట్టకుండానే రూ.కోటి 95 లక్షలు స్వాహా
- జగనన్న కాలనీలలో లెవెలింగ్ పేరిట భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు
- టీడీపీ మండలాధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్



**వెంకటాచలం, మేనేజర్‌న్యూస్ :** జగనన్న ఇల్లులు కట్టకుండానే వైసీపీ నేతలు భారీగా మెక్కేశారని వెంకటాచలం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు. వెంకటాచలం ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం అనికేపల్లి, గొలగమూడి టీడీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎంపిడిఓ కల్పనకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో అనికేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలో కింద 244 పక్కా ఇల్లు మంజూరయ్యాయని, ఇల్లులు పూర్తికాకుండానే, కొన్ని ఇళ్లకు బేస్మెంట్లు కూడా కట్టకుండానే వైసీపీ నేతలు రూ.కోటి 95 లక్షలు బిల్లులు డ్రా చేసుకొని స్వాహా చేసేశారన్నారు. వైసీపీ నేతలు, కాంట్రాక్టర్లు, అప్పటి అధికారులు కుమ్మక్కై ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునే పేదవాడికి సరఫరా చేసే ఇసుక, స్టీల్, సిమెంట్‌లను అందకుండా మధ్యలోనే నొక్కేశారన్నారు. విజిలెన్స్ ఎంక్వైరీ వేయించి నిజానిజాలను నిగ్గు తేల్చి మెక్కేసిన ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసి పేదవాడికి మంజూరైన ఇళ్లను పూర్తిగా నిర్మించి ఇవ్వాలని, మేక్కేసిన సొమ్మును రికవరీ చేసి అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపిస్తామని ఎంపీడీఓ హామీ ఇచారు, ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ సత్తార్ సాహెబ్, టిడిపి నేతలు చెమికల కిష్టయ్య, కాకి నిరంజన్, షేక్ మౌలాలి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, చెమికల పుట్టయ్య, షేక్ మస్తాన్, అనికేపల్లి, గొలగమూడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్‌శింగ్ మృతికి వైసీపీ సంతాపం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌శింగ్ మృతికి వైసీపీ నాయకులు నివాళులర్పించారు. ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండువద్ద శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పోరుబాట ప్రారంభంకు ముందు మన్మోహన్‌శింగ్ మృతికి సంతాపకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. దేశప్రధానిగా, కేంద్రార్థిక మంత్రిగా అనేక ఆర్థిక సంస్కరణలు చేసిన మహానేత మన్మోహన్‌శింగ్ అని విక్రమ్‌రెడ్డి కొనియాడుతూ.. ఆయన మృతికి సంతాపం తెలిపి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జేసిఎస్ కన్వీనర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల మండలాధ్యక్షులు బోయళ్ళ పద్మజారెడ్డి, పెయ్యల సంపూర్ణమ్మ, తూమాటి విజయభాస్కరరెడ్డి, ఏఎస్‌పేట, చేజర్ల జెడ్పిటిసి సభ్యులు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, పీర్లపార్థసారధి, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, సొసైటీల మాజీ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వాసిలి సర్పంచ్ చెలికా రమాహరిబాబు, ఆరవేడు సర్పంచ్ సూరం ప్రసాద్‌రెడ్డి, ఆత్మకూరు వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, తోడేటి మణి, చెరుకూరు శ్రీనివాసులునాయుడు, గడ్డం శ్రీనివాసులురెడ్డి, చేజర్ల వైసిపి నాయకులు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మర్రిపాడు వైసిపి నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, సుబ్బిరెడ్డి, ఏఎస్‌పేట వైసిపి నాయకులు అంబవరపు కోటిరెడ్డి, పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి, పులిమి రమేష్‌రెడ్డి, అనంతసాగరం వైసిపి నాయకులు అక్కలరెడ్డి అంకిరెడ్డి, సుబ్బారెడ్డి, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, మర్రిపాడు, సంగం, చేజర్ల మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు : వైద్య సిబ్బంది



**కావలి, మేజర్‌న్యూస్ :** జలదంకిలోని సాయి నగర్‌లో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం కరస్పాండెంట్ బత్తిన అయ్యల రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జలదంకి ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ హరి ప్రసాద్, ఏఎన్ఎం శాంతికుమారి పాల్గొన్నారు. ఈ కాలంలో విద్యార్థులు ఆరోగ్యరీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యులు హరిప్రసాద్ చక్కగా విద్యార్థులకు వివరించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి వచ్చిన తర్వాత ఎలా ఉండాలి అనే విషయంపై అవగాహన కల్పించారు ఆహారం తీసుకునే ముందు తర్వాత చేతులు ఎలా శుభ్రపరుచుకోవాలి అనే అంశాన్ని చక్కగా ప్రాక్టికల్ రూపంలో ఆరు దశలో ఒక విన్యాసంలా చూపించి విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని చేయించడం ఆకర్షణీయంగా ఉంది. అలాగే వాంతులు, గజ్జి, తామర, పొట్ట నొప్పి, తలపోటు, జ్వరం మొదలు వ్యాధులు రావడానికి గల కారణాలు తెలిపారు. అలాగే కరస్పాండెంట్ బత్తిన ఐఎల్ రెడ్డి మాట్లాడుతూ.. పైన చెప్పిన అంశాలన్నిటిని విద్యార్థులు తమ ఇంటి వద్ద కూడా పాటించాలని తల్లిదండ్రులు కూడా తెలియజేసి అందరూ మంచి ఆరోగ్యంవంతులుగా ఉండాలని వారు కోరారు. శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్యాంపస్‌లో ఇవి పాటిస్తున్నామని విద్యార్థులు చెప్పడంతో హరిప్రసాద్ ఎంతో సంతోషించారు. మా పాఠశాలకి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించిన ముఖ్య అతిథులకు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ హారిక వారికి ధన్యవాదాలు తెలిపారు.

## తిరువీధి శ్రీమన్నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన తటవర్తి రమేష్



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య ప్రముఖులు వాసవి రైస్ మిల్ అధినేత తిరివీధి శ్రీమన్నారాయణ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తటవర్తి రమేష్ వారి గృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని దర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు.

## ఆరోగ్య కేంద్రం తనిఖీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా లెప్రసి ఎయిడ్స్ టీబీ నివారణ అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదర్ వలీ క్రాంతి నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని, ఆర్టీవో ఆఫీస్ స్ట్రీట్ అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. ఎవరైతే రెండు వారాలకు మించి దగ్గు జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, సాయంత్రం చెమటలు పట్టడం వంటి లక్షణాలతో బాధపడుతున్నారో వారందరూ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ ఆరోగ్య కేంద్రాలలో కఫం పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలి. ఒకవేళ కఫం పరీక్షలో పాజిటివ్ నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు మందులు అన్ని ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. అంతేకాకుండా వాత్సల్య స్కూల్లో జరిగే ఎల్‌సీడీసీ (లెప్రసీకేస్ డిడక్షన్ క్యాంపెయిన్) కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు లెప్రసీ వ్యాధి పట్ల, టీబి వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. తరువాత డామేన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ ఎన్జీవోని సందర్శించి లేప్రోసీ పేషెంట్లు యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ వైద్యాధికారి డాక్టర్ సురేంద్రబాబు, ఫిజియోథెరపిస్టు నరసింహులు, డిపిఎమ్ఓ రమణారెడ్డి, ఆచారి, టీబి నివారణ సిబ్బందివేణు, వినయ్, కిరణ్, డిఎఫ్ ఐటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కార్డుదారులకు చౌక దుకాణాల డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు సకాలంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని తహసీల్దారు సుభద్ర సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మడలంలోని చౌక దుకాణాల డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండుగ సమయం కావడంతో నిత్యావసర వస్తువుల పంపిణీలో సమయ పాలన పాటిస్తూ ప్రతి కార్డుదారుడికి సరుకులు అందేలా చూడాలన్నారు. 1 నుంచి 17వ తేదీలోపు సరుకులు పంపిణీ పూర్తి చేయాలన్నారు. నిత్యావసర వస్తువుల పంషిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు షాజియా, ఆర్ఐ సురేంద్ర, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానిమృతి తీరని లోటు : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మహెూన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చి ప్రజల అభ్యుదయానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే ఆధార్, ఉపాధి హామీ పథకం, ఆర్టిఐ వంటి అనేక చట్టాలు రూపుదిద్దుకున్నాయని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సొసైటీ సభ్యులు ఈకేవైసీ వెంటనే పూర్తిచేయాలి : ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సభ్యుల ఈకేవైసీ వెంటనే పూర్తిచేయాలని ఆత్మకూరు ఎంపీడీఓ పి.ఇజాక్‌ప్రవీణ్ సూచించారు. ఆయన శుక్రవారం మండలంలోని మహిమలూరు సచివాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఆదేశాలమేరకు సొసైటీల సభ్యుల ఈకేవైసీ వెంటనే పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈనెల 31వ తేదీన ఎన్టీయార్‌భరోసా పెన్షన్ల పంపిణీ చేయాలన్నారు. అందుకుగాను ఈనెల30వతేదీనాడే బ్యాంకుల నుండి నగదు డ్రాచేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో హౌస్‌హోల్డ్స్‌కు మ్యాపు కాకుండా చిన్నపిల్లలు, ఇతరులను గుర్తించి మ్యాపింగ్ చేయాలన్నారు. ఈసందర్భంగా ఎస్‌సి కులగణన సర్వే పూర్తిచేసిన జాబితాలను ఆయన పరిశీలించారు. ఇందులో ఏదేని అభ్యంతరాలుంటే ఈనెల 31వ తేదీలోగా ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు స్వీకరించి వెరిఫికేషన్ పూర్తిచేయడానికి జనవరి 6వ తేదీ వరకు అవకాశం ఉందని ఇజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. అనంతరం జనవరి 10న తుది జాబితా ప్రచురిస్తారన్నారు. ఎవరైనా అభ్యంతరాలుంటే సంబంధిత వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈవిషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిమలూరులో పొలంబడి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులో శుక్రవారం జీపీపీ పొలంబడి కార్యక్రమాన్ని మండలవ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అతిథిగా స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు వి.దేవసేనమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవసేనమ్మ మాట్లాడుతూ.. వరిసాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడంతోపాటు సాగు ఖర్చులు తగ్గించుకునే దిశగా అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా జీపీపీ పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రైతులు పంటసాగులో వేపనూనె వాడడంతోపాటు పురుగు, తెగులు ఉధృతిని బట్టి సస్యరక్షణ మందులు పిచికారీ చేసుకోవాలని ఆమె సూచించారు. మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు పంటసాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలన్న లక్ష్యంగా సూచనలు, సలహాలిచ్చారు. అనంతరం వరిపొలంలో క్షేత్రపరిశీలన గావించి రైతులకు పలు అంశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిమలూరు సర్పంచ్ పి.చంద్రశేఖర్, ఎంపీఈఓ షేక్ ఖాజానవాజ్, వీఏఏ కీర్తన, ప్రకృతివ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 30న పంచాయతీలో వేలంపాటలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈనెల 30వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మకూరు డీఎల్‌పీఓ ఆధ్వర్యంలో వివిధ అంశాలకు సంబంధించి వేలంపాటలు నిర్వహించనున్నట్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ కరీముల్లా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కూరగాయల మార్కెట్లో పది గదులు, పంచాయతీ బస్టాండ్లో రాకపోకలు సాగించే ప్రైవేటు వాహనముల నుంచి రోజువారి రుసుం వసూలు. శిథిలావస్థకు చేరిన చెత్త ఆటోలు, రిక్షాలు, పాత ఇనుప వస్తువులకు వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. గతనెలలో నిర్వహించిన వేలంపాటల్లో పాటదారులు డబ్బులు చెల్లించకపోవడంతో రద్దు చేయడం జరిగిందన్నారు. కావున ఆసక్తిగల వారు వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరాడు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీశక్తి భవనంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో అప్పాజీ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ మూలె పద్మజ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

# పథకాలెన్ని అమలుచేస్తున్నా సర్కారుబడుల్లో తగ్గిన విద్యార్థులు

- విలీనంతోనే హుళానం
- ఆత్మకూరులో రెండుపాఠశాలల్లో సున్న నమోదు
- 9పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకం
- తాజాప్రభుత్వ నిర్ణయాలపై కొండంత ఆశలు




ముగ్గురు విద్యార్థులున్న ఉర్దుపాఠశాల భవనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తాం.. విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకు ప్రాథమిక దశలోనే పునాదులు వేస్తాం.. ఆంగ్లమాధ్యమం ప్రవేశపెడుతున్నాం, చిన్నారులందరినీ సర్కారుబడులకు రప్పిస్తాం.. అమ్మఒడి, మధ్యాహ్నాంభోజనం, విద్యాదీవెన, విద్యాకానుక, యూనిఫారం దుస్తులు, బూట్లు, బెల్టు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇస్తాం అంటూ ఎన్నెన్నో ప్రయోగాలను వైసీపీ ప్రభుత్వం అమలుచేసినా తీరా చూస్తుంటే ఏఏటికాఏడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. తల్లిదండ్రులు కాన్వెంట్లపై మోజు పెంచుకుంటున్నారు. ఆత్మకూరు మండలంలో గత 2విద్యాసంవత్సరాలు, ఈ విద్యాసంవత్సరం పరిశీలిస్తే విద్యార్థుల సంఖ్య పెరగకపోగా తగ్గిపోయింది. గత ప్రభుత్వ హయాంలో తరగతుల విలీనం, కొత్తతరగతుల ఏర్పాటు తదితర కారణాలతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. తాజా తెలుగుదేశం ప్రభుత్వం ప్లస్‌టు రద్దు, తరగతుల విలీనం రద్దు తదితర నిర్ణయాలను తీసుకుంటుండడంతో ఇకనైనా విద్యావ్యవస్థ గాడినపడుతుందా అని జనాలు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆత్మకూరు మండలంలో ఈ విద్యాసంవత్సరం పరిశీలిస్తే ఉన్నతపాఠశాలలు 13, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 63 ప్రభుత్వపరంగా ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరం ఆరంభమై అడ్మిషన్లు పూర్తయ్యాక పరిశీలించగా ఈ 76 పాఠశాలల్లో 1నుండి 10 తరగతుల విద్యార్థుల సంఖ్య 4483గా ఉండగా 13 ఉన్నత పాఠశాలల్లో 2817మంది విద్యార్థులు కాగా మిగతా 63 ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 1664మంది మండలంలో మాత్రమే ఉన్నారు. సగటున ఒక పాఠశాలకు 26.4మంది ఉన్నారు. మండలంలోని ఆరవేడుజంగాలపల్లి, అల్లీపురం పాఠశాలల్లో విద్యార్థులు గతంలో ఉన్నవారు వెళ్ళిపోగా ఈదపా సున్న నమోదు కావడంతో ఆపాఠశాలలు మూతపడ్డాయి. మండలంలోని 10మందికన్నా విద్యార్థులు తక్కువగా 9పాఠశాలలు, 25మందికన్నా తక్కువగా 22పాఠశాలలున్నాయి. సాతానుపల్లి పాఠశాలలో 6మంది, చెర్లోయడవల్లి పాఠశాలలో 8మంది, మురుగుళ్ళమెయిన్ పాఠశాలలో నలుగురు, అప్పారావుపాళెం ఈస్ట్ ఎస్‌సి పాఠశాలలో 7మంది, ఆత్మకూరు ఈస్ట్ పాఠశాలలో 10మంది, ఎల్‌ఆర్‌పల్లి ఉర్దుపాఠశాలలో ముగ్గురు, ఎల్‌ఆర్‌పల్లి మెయిన్ పాఠశాలలో 6మంది, వాసిలి ఎస్‌సి పాఠశాలలో 5మంది, పేరారెడ్డిపల్లి ఎస్టీ పాఠశాలలో 7మంది, రావులకొల్లు పాఠశాలలో ముగ్గురు మాత్రమే విద్యార్థులుండడంతో ఈ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి ఉర్దుపాఠశాలలో 2021-22లో ఒక్క విద్యార్థి, ఒక ఉపాధ్యాయుడు, 2022-23లో నలుగురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు, ఈదపా ముగ్గురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు, ఒక స్వీపర్‌కూడా పనిచేస్తుండగా ఈపాఠశాలకు రెండు పక్కా భవనాలుండగా రిపేర్లు, బాత్‌రూముల నిర్మాణాన్ని ప్రభుత్వం 12లక్షల రూపాయలుతో చేసింది. రావులకొల్లులో గత ఏడాది ఐదుమంది, ఈదపా ముగ్గురు విద్యార్థులు కాగా రెండు భవనాలుండగా మళ్ళీ 17లక్షల రూపాయలతో భవనాలు నిర్మించారు. నాడు-నేడు అంటూ అవసరం ఉన్నాలేకున్నా లక్షలాదిరూపాయలు వెచ్చించడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో ఈపరిస్థితి ఏర్పడింది. వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మొన్నటిదాకా అధికారంలో ఉన్న ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేకచట్టాలు తేవడం, అనేక యాప్‌లు ప్రవేశపెట్టడం, అనేక పథకాలు అమలు చేయడం అందరికీ తెల్సిందే. దాంతో వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిణామాలతో అనేకమంది తల్లిదండ్రులు తమ బిడ్డలను వ్యవప్రయాసలతో ప్రైవేటు స్కూళ్ళలో చేర్పుతున్నారు. ఇక 14సంవత్సరాల లోపు చిన్నారులు బడి బయట ఉండరాదని, అనేక చట్టాలు అమలు చేస్తున్నా చిత్తుకాగితాలు సేకరించడం, ఇతరత్రా పనుల్లో నిత్యంత బయట డ్రాపవుట్స్‌గా కన్పిస్తున్నారు. ఆత్మకూరు మండలంలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు 76కాగా 2021-22లో 5503మంది విద్యార్థులు కాగా 2022-23లో 5126మందిగా, ఈదపా 4481మంది విద్యార్థులున్నారు. ఏటా ఎన్నెన్నో కోట్ల రూపాయలతో అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్న ప్రయోగాలు చేస్తున్నా విద్యార్థుల సంఖ్య తగ్గుతూనే ఉండగా ఒక్క ఆత్మకూరు మండలంలోనే రెండు పాఠశాలల్లో సున్ననమోదు, 10మందికన్నా విద్యార్థులన్న పాఠశాలలు 10 కాగా 25మందికన్నా తక్కువగా 22పాఠశాలలుండడం గమనార్హం, ముగ్గురు, నలుగురు, ఐదుమంది విద్యార్థులన్నచోట వారు ఖచ్చితంగా ఆ పాఠశాలలో చదివేవారేనా, పాఠశాల ఉనికికోసం ఒకటి, రెండు పేర్లు తూతూమంత్రంగా నమోదు చేశారా అనే సందేహంకూడా ఉంది. పలు ప్రాథమిక పాఠశాలల్లోనుండి 3, 4, 5 తరగతుల విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలకు పంపినా అక్కడ వారికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను మాత్రం నియమించలేదు. ఉన్నత పాఠశాలలో జూనియర్‌కాలేజి అని ప్రకటించిన ప్రభుత్వం ఆత్మకూరులో రెండేళ్ళ క్రితం ఒక మహిళాజూనియర్‌కాలేజిని ప్రారంభించి ఒక్కరినీకూడా సిబ్బందిని, అధ్యాపకులను నియమించనందున ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులే బోధించగా పరీక్షల్లో ఈకాలేజిలో అత్యధికంగా విద్యార్థినిలు ఇంటర్‌లో ఫెయిల్‌కాగా ప్రభుత్వం తమ ప్రయోగం విఫలమైందని భావించి కాలేజిని మూసివేశారు. ఈనూతన ప్రభుత్వం గత చట్టాలను పున:పరిశీలించాలని, కొన్నింటిని రద్దుచేయాలని, అస్తవ్యస్తంగా మారిన విద్యావ్యవస్థను సక్రమబాటలోకి తేవాలని, విద్యార్థులు అధికంగా కోట్లాదిరూపాయలు వెచ్చించే ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు.



ఒక్క విద్యార్థితో సాగిన ఎల్‌ఆర్‌పల్లి ఉర్దుప్రాథమిక పాఠశాల

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాల్సిందే..





- సునామి లా తరలివచ్చిన వైసీపీ కార్యకర్తలు
- పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా కదం తొక్కిన వైసిపి శ్రేణులు
- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ ఆదాల ఆధ్వర్యంలో మూడు వేల మంది వైసీపీ కార్యకర్తలతో భారీ ర్యాలీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా నెల్లూరు నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో శుక్రవారం భారీ ర్యాలీని వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు. నెల్లూరు మిని బైపాస్ రోడ్డు మహేశ్వరీ - పరమేశ్వరి కళ్యాణ మండపం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా చేపట్టిన భారీ నిరసన ర్యాలీ విజయవంతమైంది. ఈ ర్యాలీలో 3వేలకు మందికి పైగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజల పాల్గొని నల్ల రంగు దుస్తులు ధరించి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని నినాదాలు చేస్తూ కదం తొక్కారు. మినీ బైపాస్ రోడ్డులోని పూలే బొమ్మ మీదుగా మిలీనియం సబ్ స్టేషన్ వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలు లాంతర్లు చేత పట్టుకొని ఉరి తాళ్ళు మెడకు తగిలించుకొని కూటమి ప్రభుత్వం పెంచిన కరెంట్ బిల్లులు చెల్లించలేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం మిలీనియం సబ్ స్టేషన్ వద్దకు చేరుకొని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ అంటూ అబద్ధపు హామీలను గుప్పించి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడని అన్నారు. అధికారంలోకి రాకముందు చంద్రబాబు కరెంట్ బిల్లులు అసలు పెంచేది లేదని చెప్పి ఈరోజు కరెంటు బిల్లులు భారీగా పెంచి ప్రజలపై భారం మోపారని అన్నారు. విద్యుత్ చార్జీల పెంపుతో దాదాపుగా 15వేల కోట్ల రూపాయలు భారం ప్రజలపై పడనుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు అబద్ధాలే చెప్పగలరని మరోసారి నిరూపించుకున్నారన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు సతమతమవుతున్నారని తక్షణమే ప్రభుత్వం విద్యుత్‌ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. విద్యుత్‌చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుసేని, మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వర రెడ్డి,కార్పొరేటర్లు నీలి రాఘవరావు, కరిముల్లా, జయలక్ష్మి, యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, మైనార్టీ విభాగం అధ్యక్షులు సిద్దిక్, వాణిజ్య విభాగం అధ్యక్షులు మంచి కంటి శ్రీనివాసులు, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జనవరి 5 నుంచి ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ క్యారమ్స్ టోర్నమెంట్




- 80 ఏళ్ల తర్వాత మొట్టమొదటి సారిగా ఆల్ ఇండియా టోర్నమెంట్‌కు నెల్లూరు ఆతిథ్యం
- పోటీల్లో పాల్గొన్న పలువురు ప్రపంచ ఛాంపియన్లు

నెల్లూరు నగరంలోని స్థానిక నెల్లూరు క్లబ్‌లో ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ క్యారమ్స్ టోర్నమెంట్ ను జనవరి 5 నుంచి 8 వరకు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిలకాల శ్రీమన్నారాయణ తెలిపారు. ఈ మేరకు నెల్లూరు క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దాదాపు 80 ఏళ్ల తర్వాత నెల్లూరు నగరంలో ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ టోర్నమెంట్‌కు దేశంలోని అత్యున్నత టీమ్‌లతోపాటు ఐదు మంది ప్రపంచ ఛాంపియన్లు హాజరవుతారని వివరించారు. మొత్తం 24 రాష్ట్రాల నుంచి 33 టీములు ఈ పోటీలకు హాజరవుతాయని ఆయన వివరించారు. మొత్తం నాలుగు రోజులు పాటు ఈ పోటీలు సాగుతాయని పోటీలకు హాజరయ్యే టీమ్ లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం 2 లక్షల క్యాష్ ప్రైజ్‌ను నిర్ణయించామన్నారు. నెల్లూరు క్లబ్ కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి, మల్రెడ్డి కోటారెడ్డిలు ఈ టోర్నమెంటు కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ టోర్నమెంట్ కి సంబంధించి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా క్యారమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులు రాకీబుల్ హుస్సేన్‌తో పాటు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇంటర్నేషనల్ క్యారమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జోసఫ్ మేయర్ (స్విట్జర్లాండ్) నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డితోపాటు పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు క్లబ్ కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి, జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ కార్యదర్శి వి.రఘురాం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైద్య విధానాలపై అవగాహన పెంచుకోండి : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వైద్య రంగంలో అధునాతన వైద్య విధానాలపై వైద్యులు అవగాహన పెంచుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సూచించారు. కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ద ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆర్టిసి సమీపంలోని రాజేశ్వరి కళ్యాణ మండపంలో 62వ పీఎంపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పీఎంపీ దేను పురస్కరించుకొని నెల్లూరు జిల్లా యూనిట్ సభ్యులకు నూతన వైద్య విధానాలపై అవగాహన సదస్సును కల్పించడం శుభ పరిణామం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రముఖ హాస్పిటల్ ల ప్రతినిధులు, వైద్యులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ప్రతి శుక్రవారం జరుగు అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అందరికీ అన్న ప్రసాదం వచ్చేటట్లు, అన్నదాన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన ఆలయ కార్యనిర్వహణ అధికారి, సహాయ కమీషనర్ జనార్దన్‌రెడ్డి. భక్తులను పేరుపేరునా పలకరించి అన్న ప్రసాదాల సౌకర్యం గురించి తెలుసుకున్నారు. భక్తులు ఆలయ అధికారులు చేసిన ఏర్పాట్లును మెచ్చుకుని సంతృప్తిగా భుజించి అన్ని ఏర్పాట్లు సక్రమంగానే ఉన్నాయని తెలిపారు.

## ఆదిత్య స్పైస్ ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** శింగరబోట్లపాలెం గ్రామం నందు కందుకూరు పట్టణానికి చెందిన కొంజేటి రవికుమార్, కొంజేటి అనిల్ కుమార్ ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఆదిత్య స్పైస్ ఇండస్ట్రీస్‌ను గురువారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ప్రారంభించారు. ముందుగా ఆహ్వానితులు రవికుమార్ అనిల్ కుమార్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకి ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొదటినుంచి సౌమ్యులుగా పేరు ఉన్న రవికుమార్, అనిల్ కుమార్ ప్రారంభించిన ఆదిత్య స్పైస్ ఇండస్ట్రీస్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. మీరు చేస్తున్న నూతన వ్యాపారం బాగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఇండస్ట్రీస్ రావటం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మూలస్థానేశ్వరుని పరకామణి లెక్కింపు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం మూలాపేట నెల్లూరు నందు జనవరి 2వ తేదీ గురువారం ఉదయం10 గం లకు శ్రీ స్వామి మరియు అమ్మవారుల హుండీలు లెక్కింపు కార్యక్రమం జరుగును అని కార్యనిర్వ హణాధికారి గుడికి వచ్చే భక్తులకు పాత్రికేయులకు అందరికి తెలియజేశారు.

## వైయస్సార్ సీపీ పోరుబాటకు భారీగా కార్యకర్తలు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరెంటు చార్జీలు బాదుడుపై వైఎస్ఆర్సిపి పోరుబాట అనే కార్యక్రమాన్ని నిర్వహించగా శుక్రవారం పంటపాలెం గ్రామం నుంచి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు నాయకులు అక్కడికి వెళ్లారు. స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి సారథ్యం వహించారు. అక్కడికి వెళ్లి పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిశారు. కార్యక్రమానికి వచ్చినందుకు పార్టీ నాయకత్వం పంటపాలెం కార్యకర్తలను అభినందించింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ పాలనలోనే విద్యుత్ రంగం సర్వనాశనం

## నేటి ధర్నా చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది : కప్ప ప్రభాకర్ రాజు




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పదవి కాలంలోనే రాష్ట్రంలో విద్యుత్ రంగం సర్వనాశనం అయిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు తెలిపారు. శుక్రవారం సీతారాంపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులకు దమ్ముంటే శ్వేత పత్రానికి సిద్ధం కావాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంత విద్యుత్ చార్జీలు పెరిగాయో, గడిచిన ఐదు సంవత్సరాల జగన్ పాలనలో ఎంత మేరకు విద్యుత్ చార్జీలు పెరిగాయో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని తెలిపారు. నేటి వైఎస్ఆర్సిపి పార్టీ చేపట్టిన ధర్నా చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో విద్యుత్ రంగంలో జరిగిన అవినీతి, కుంభకోణం, బయటపడుతుందని విషయాన్ని గుర్తించి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుమ్మడికాయ దొంగలు భుజాలు తలముకున్నట్లు రాష్ట్రంలోనే వైఎస్ఆర్సీపీ శ్రేణులను ధర్నాలకు ప్రేరేపిస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇలాంటి ఎన్ని నాటకాలు ఆడిన త్వరలోనే విద్యుత్ రంగంలో జరిగిన అవినీతి అనుకొండలకు, తగిన మూల్యం చెల్లించుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలు సుపరిపాలన మధ్య, సుఖ సంతోషాలతో ఉన్నారని, దీని జీర్ణించుకోలేక తమ కార్యకర్తలను నాయకులను అసత్యాలు వల్లించేలాగా ధర్నా చేస్తున్నారని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాలలో కేవలం వైసీపీ కార్యకర్తలు తప్పక ప్రజలు ఎక్కడ పాల్గొనలేదని తెలిపారు.

# నెల్లూరు జిల్లా జనసేన ఇన్‌చార్జ్‌ని సన్మానించిన జన సైనికులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని కోదండరాంపురం గ్రామంలో జనసేన పార్టీ జిల్లా ఇన్చార్జి నూనె మల్లికార్జున యాదవ్‌ను, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి, నా సేన కోసం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీరావును జలదంకి జనసేన నాయకులు రామ్మూర్తి, తేల ప్రోలు రమేష్, శెట్టిపల్లి మధు, అన్వేష, సింగ మనేని అరవిందు, జానీ తదితరులు కలిసి శాలవాలతో సత్కరించారు. కలిగిరి మండలం లక్ష్మీపురం పంచాయతీలోని కందులువారిపాలెం ఎస్సీ కాలనీలో గత 40 సంవత్సరాలుగా రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ విషయం ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కాశీరావు సహకారంతో జిల్లా నాయకులు దృష్టికి జలదంకి జనసేన నాయకులు తీసుకుపోగా స్పందించిన జిల్లా జనసేన నాయకులు గ్రామానికి వెళ్ళు రహదారిని పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ బండారు లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, రవికుమార్, రాఘవేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామికి చెన్నై వాసి భారీ విరాళం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జొన్నవాడ శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నిత్య అన్నదాన పథకంకు చెన్నై నగరం విల్లివాక్కం వాస్తవ్యులు రామిసెట్టి సురేష్ ధర్మపత్ని విజయలక్ష్మి దంపతులు శ్రీవార్ల నిత్య అన్నదానంకు రూ.13లక్షలు విరాళంగా కార్య నిర్వహణ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు శ్రీవార్ల దర్శనం కల్పించి ప్రత్యేకంగా పూజలు జరిపించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రం, కుంకుమ, తీర్థ ప్రసాదాలు దాతలకు అందజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమానికి విరాళం సమర్పించిన దాతలకు శ్రీవార్ల అశ్శీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆకాం క్షించారు. ఈ మొత్తం ఫిక్స్ డిపాజిట్ రూపంలో బ్యాంకు నందు జమ చేసి అందుపై వచ్చు వడ్డీతో ప్రతి సంవత్సరం దాతలు కోరిన రోజున అన్నదానం కార్యక్రమం జరిపించబడునని తెలిపారు. ఈ 6నెలలు కాలంలోనే మొత్తం 71లక్ష రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగినదని తెలిపారు. దేవస్థానం నందు ప్రతి రోజు సుమారు 500 మంది భక్తులకు, శుక్ర వారంలలో 1000 నుండి 1500 మంది భక్తులకు అన్నదానం కార్య క్రమం జరు గునని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నదానంకు మించిన దానం లేదు, సుదూర ప్రాంతముల నుండి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శ నార్థం కొరకు విచ్చేయు భక్తులకు నిరంతరం అన్నప్రసాద వితరణ చేయుటకు దాతలు విరివిగా విరాళములు అందజేసి శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి ఆశీస్సులు పొందవలసి నదిగా సహాయ కమీషనరు, కార్యనిర్వహణా ధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## రెవెన్యూ సదస్సుకు ఎనిమిది అర్జీలు ఇచ్చారు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కొంతమంది రైతులు తమ సమస్యలపై అధికారులకు అర్జీలు ఇచ్చారు. 8 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. సర్వే డిటి శ్రీనివాసులు, మండల సర్వేయర్ అను రూప్ రైతుల నుండి అర్జీలు తీసుకుని ఆన్లైన్ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులతో కొన్ని విషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో అధికారి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మదేవిలో కొత్తపల్లి జన్మదిన వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి గ్రామంలో శుక్రవారం అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు చేశారు. గ్రామ సచివాలయంలో స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కొన్ని వస్తువులు ఇచ్చారు. సాయంత్రం కొత్తపల్లి సమక్షంలో జన్మదిన వేడుకలు జరిపారు. కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా ఉంది



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రైతులకు అందుబాటులో యూరియా ఉందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ శాఖ ఏఓ జోత్స్న రాణి అన్నారు. శుక్రవారం పంటపాలెం సొసైటీ కేంద్రంలో యూరియా బస్తాలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు యూరియాను తీసుకెళ్లారు. అనంతరం మాట్లాడారు. ఒక రోజులోనే 90 టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామన్నారు. మరో 120 టన్నులు యూరియా రైతులకు సిద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు. రెండు రోజుల్లో అదనంగా మరో 60 టన్నులు యూరియా రైతు భరోసా కేంద్రాలకు వస్తుందని అగ్రికల్చర్ ఆఫీసర్ తెలియజేశారు. రైతు భరోసా కేంద్రాలకు యూరియా సరఫరా చేసే క్రమంలో ప్రభుత్వం పాలసీని ఏర్పాటు చేసిందని ఈ విషయాన్ని రైతులు తెలుసుకోవాలన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో రైతులకు సేవలు చేస్తున్నామని తెలిపారు.

## కృష్ణపట్నం ఆలయాల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలోని సిద్దేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనార్దన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేత నిర్వహించారు. ఆయనతోపాటు అధికార పార్టీ నాయకులు కోదండరామయ్య, అర్చకులు ఉన్నారు. ఈ నేపథ్యంలో అర్చకులు సోమిరెడ్డి కుటుంబ సభ్యులను దీవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కృష్ణపట్నం గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.